

# అన్వేషణ

కొడవటిగంటి కుటుంబరావు
రావి కొండలరావు

నిరుద్యోగుల ఉద్యోగాలను, ఉద్యోగులు ప్రమోషన్లను ‹ న్వేషిస్తారు; శాస్త్రవేత్తలు ప్రకృతి రహస్యాలనూ, క్తులు భగవంతుణ్ణీ, అపోజిషన్ పార్టీలవారు ఐక్య ంఘటననూ అన్వేషిస్తారు!

అమెరికా దేశాంతరాలలో వరాలను
అన్వేషిస్తుంది.బడుగుదేశాలు విదేశీ ట్టుబడినీ,
"స్వతంత్ర" రాజ్యాలు చీకిపోయిన నియంత
లనూ అన్వేషిస్తాయి. పోలీసులు నే స్తులను -
దానికేం? — అన్వేషిస్తారు. అ: ఖ్యాకులు
కాపుసారాను అన్వేషిస్తారు. ఐ స్త్రీల బడితె
ల్లాంటి అమ్మాయిలు డిటో ల్లాంటి అ మ్మాయిల
కోసం అన్వేషిస్తారు. సినిమా ప్ర హ్యాసత్తు
కథలకోసమూ, అధికారులు లంచాల ‹సమూ,
కొత్త రచయితలు తమ రచనలు ‹ ప్పవేసే
పత్రికలకోసమూ అన్వేషిస్తారు. డపిల్లల
తండ్రులు వరులకోసం అన్వేషిస్తా . పరీక్ష
లకు కూచున్న విద్యార్థులు కొంద‹ ప్యాస్
మార్కుల కోసం అన్వేషిస్త ‹....ఈ
సొదంతా ఏమిటి? అనుక్షణము ఎవరో
ఒకరు దేనికో దానికిగాను అన్వేషణ చేస్తూనే
ఉంటారు. ఈ అన్వేషణ లేకపోతే జీవితమే
లేదు.

అయితే ఈ అన్వేషణ అనే మాటకేసి మనం కొంచెంసేపు కన్నార్పకుండా చూస్తే దీని వెనక మనిషియొక్క అ స హా య తా, తడువులాటా, అ యో మ య మూ ఉన్నట్టు పొడగట్టుతుంది. "మనకు కావలిసినది ఏమిటి? అది ఎక్కడ ఉంటుంది? దాన్ని ఏవిధంగా సాధించాలి?" ఈ మూడు ప్రశ్నలలో ఏకొన్నింటికో, అన్నింటికో సమాధానాలు



తెలియనప్పుడే అన్వేషణ! జేబులో సిగరెట్టు పెట్టె నిప్పుపెట్టె ఉన్నవాడు అన్వేషణ చేసే కర్మేం? నిక్షేపంగా సిగరెట్టు పెట్టెలోంచి సిగరెట్టు తీసి నోట పెట్టుకుని, అగ్గిపుల్ల వెలిగించి అంటించుకుంటాడు. నాకో స్నేహితుడుండేవాడు; అతను జేబులో నిప్పుపెట్టె వేసుకుని తిరుగుతూ, సిగరెట్లు గలవాళ్ళకోసం అన్వేషణ చేసేవాడు.

మొదటి ప్రశ్న — అనగా, మనకేం కావాలి? అన్నదానికి — సమాధానం తెలిసి మిగిలిన ప్రశ్నలకు సమాధానం తెలియని కారణంచేత చెయ్యవలసి వచ్చే అన్వేషణలు దేశవాళీ అన్వేషణలు. ఒక కుర్రాడు ఎగ్జిబిషన్‌కు వెళ్ళినప్పుడు తల్లిదండ్రులకు ఎడమై పోయి, ఆఫీసుకు వెళ్ళి, "మా అమ్మా నాన్నా తప్పిపోయారు." అని రిపోర్టు చేశాట్ట. ఇది దేశవాళీ అన్వేషణ, పిల్లలుకూడా చెయ్యవచ్చు. అన్వేషణకు కీలకమైన ప్రశ్న "అది ఎక్కడ ఉన్నది?" అనేది. "దాన్ని ఎట్లా సాధించాలి?" అన్నది ఒక ప్రశ్నక్రింద అన్వేషకులు ఒకంతట ఒప్పుకోరు. అది తెలియదని ఒప్పుకుంటే తాము అన్వేషణకు పనికిరామని ఒప్పేసుకోవాలిసొస్తుంది. అలా ఒప్పుకోవటం ఎవరి కిష్టముంటుందీ?

నం 1. ప్రశ్నా, నం 2 ప్రశ్నా ఏర్పడ్డ అన్వేషణలు సిసలైన అన్వేషణలు. అదే

మిటో తెలీదు. అది ఎక్కడ ఉన్నదీ ాదు. ఈ విషయాన్ని లౌక్యంగా అన్వే కులు ఒప్పుకుంటారు .... "అమ్మాయికి మె ాడా? ఎక్కడో పుట్టి పెరుగుతూనే ఉనా ను:" అంటారు పిల్లల తల్లిదండ్రులు .... " ుకు పోతుంటే ఆ వివరాలు వాటంతట అవే వచ్చే స్తాయి." అంటాడు సినిమా రచయిత.

ఇటువంటి అన్వేషణ "పీటముడి పడ్డ ప్పుడు అన్వేషకుడు. "ఏరూపంబున దీ ెల్తు, ఇకమీదేవేల్పు చింతింతు, ఎవ్వారిందు ాదు, ఎవ్వరత్తయినః" అని తనను తాను ప్రశ ంలో ముంచెత్తుకుంటాడు. ఇలాంటి అన్వే ణలో కృతార్థుడైనవాడు తరించిపోయి తత్వం ెరటి పండు వొలిచిపెట్టినట్టుగా చెప్పేస్తాడు. ' ందు గల డిందులేడని సందేహము వలదు. చక్రి సర్వోపగతుండు; ఎందెందు వెదకి ిచిన అందందేగలడు"; అంటాడు. — "ఉ ్యగం కావాలి. బాబాయ్:" అంటే సీతప ారు. "ఉద్యోగాలకేవిట్రా? లక్షలు. అ ు:" అన్నట్టు. సినిమా కథలో కొత్తదనం వటా టానికి గిరీశంగారు సూక్ష్మోపాయాలు చెప్పి నట్టు.

కాకపోతే ఈ తరించినవాళ్లతో చి ్కమి టంటే. వీళ్ల అనుభవం అన్వేషణ ుద్ర ముతో బుటకలు వేవేవాళ్లకి కొంచె ూడా అక్కరకురాదు. కూతురికి పెళ్లి చెయ వలసి ఉన్న ఆసామీ, ఆ ఫీట్ చేసేసిన ఆ ినతో తన గోడు మొరపెట్టుకుంటే. " ుగో. చూడండీ! మీరు హైరానపడి కొంచెముకూడా ప్రయోజనంలేదు. మీరు రాయిలా కూచుండి పొండి. ఆ ఘడియ రాగానే ఆ సంబంధం మిమ్మల్నే వెతుక్కుంటూ వస్తుంది. నేను మా చలిమిడిముద్దకి అలాగే చేసేశాను." అంటాడు. కుడిచికూచున్నవాడిమాటలు ఆక లితో చెవులు దిబ్బెళ్ళుపడ్డవాడి తలకెక్కు తాయా? అనుమానించవలసిన విషయం. చద్దెన్నంతిన్న సుబ్బి మొగుడాకలే మెరుగు అనుకున్నట్టు.



అది అలాఉంచి. ఈ తరించినవాళ్ళందే వీళ్ళ అన్వేషణకు పరమార్థముంటుందని మరిచిపోతారు. దేవుణ్ణి ఎక్కడ చూసినా చాలుననుకునేవాడితో "ఎందెందు వెదకిచూచిన అందందే గలడు." అని చెప్పటం నిష్ప్రయో జనం. అలాగే ఒక్క ఉద్యోగంతో తృప్తి పడేవాడికి లక్షలకొద్దీ ఉండే ఉద్యోగాలను గురించి చెప్పి ఏం లాభం? "ఒరే, నాయనా, ఫలానా ఆఫీసులో నీకు పనికొచ్చే ఉద్యోగం ఉంది." అనేస్తే అన్వేషకుడి అన్వేషణ పూర్తి అయిపోతుంది. కాని తరించినవాళ్లు ఇతరుల అన్వేషణకు, చూస్తూ చూస్తూ, ఫుల్‌స్టాప్ పెట్టరు.

అన్వేషణలో నవరసాలకూ అవకాశం ఉంది. "చంకలో బిడ్డను పెట్టుకుని ఊరంతా వెతికింది." అన్న సామెత ఉండనే ఉంది. అది హాస్యం. వెతకబోయిన తీగ కాళ్ళకు తగలటం అద్భుతరసం. దేశవాళీ అన్వేష ణల్లోనే రసోత్పత్తికిగాని (రసాభాసకుగాని) అవకాశాలు హెచ్చు. ఒక ఉదాహరణ మనవిజేస్తా:



ఒకవాడు ఒక పెద్దమనిషి ఆదుర్దాగా ఇల్లంతా వెతకటం గమనించాను. ఆయన వెతికేచోట్లనుబట్టీ, వెతికేపద్ధతినిబట్టీ ఆయ నకు కావలసిందేదో డిటెక్టు చేద్దామని చాలా సేపు చూశాను. ఆయన గూళ్ళన్నీ వెతికాడు, పెట్టెలన్నీ వెతికాడు, బట్టల మడతలన్నీ విప్పి మరీ వెతికాడు, దండెంమీద బట్టలన్నీ అటూ ఇటూ జరిపి చూశాడు. చాప ఎత్తి చూశాడు. జేబులన్నీ వెతికాడు. చిన్న పాకెట్‌బుక్ తీసి పేజీ పేజీ మధ్యా వెతికాడు. ఇంకేముంది. దొరికిపోయారుగదా అనుకుని, "రూపాయినోటా ఏమిటి, వెతుకుతున్నారు?" అన్నాను.



"కాదోయ్. కళ్ళజోడు :" అనా ాయన.

అన్వేషణ వెంట అయోమయం ఉంటుం దనే పరమ సత్యం అలా ఉండగా, న్వేషణ మూలంగా ఉన్న అయోమయం వ ఁత అవు తుందన్నది మనందరికీ అనుభవ ద్వారా తెలిసిన సంగతే. ఇది మొదట్లో అంత తీవ్రంగా ఉండదు. కాని రానురా విశ్వ రూపం దాల్చుతుంది. మన మిత్ర ెవడైనా పోయినా ఫౌంటెన్ పెన్ కోసం పోపు పెట్టెలో వెతకటం మనకంట పడ్డట్టాయెనా, త్రగాడు ఆ ఫౌంటెన్ పెన్ కోసం చాలా ణ్ణుంచీ వెతుకుతున్నాడని రూఢి చేసుకోవ . వెతి కినచోటనే వెతకటమూ, ఇం పా బు ల్ స్థలాల్లో వెతకటమూ, పోయిన వస్తు మొక్క రూపమూ, రంగూ, ప్రమాణమూ ర్తిగా మరిచిపోవటమూ అన్వేషణయొక్క చరమ దశను సూచిస్తాయి. దీన్ని నేతి నేతి శ అన వచ్చునా ?

సినిమాలలో, ముఖ్యంగా శగాన ఘట్టాలలో. ప్రేయసీ ప్రియుల ానిలేట రల్, లేక బైలేటరల్ అన్వేషణలో ంగార, అద్భుత, హాస్యరసాలు ఇమిడి టాయి. 1963 లో తీయబోయే సినిమాలోని ఘట్టం చూడండి : రేలంగి గిరిజా డు యెట్. ఇద్దరూ హీరో ఇంటి పెరట్లో దాగు మూత లాడుతూ పాడతారు. "ఎంత చక్క న్నావే పిల్లా !" అంటూ రేలంగి గిరిజను పట్టుకో బోతాడు. గిరిజ మాయమైపోతుంది. రేలంగి చేతికి పొదున వేళ్ళాడే పొట్లకాయ చిక్కు తుంది. దాన్ని విరిచి తింటూ రేలంగి పొట్ల మాను చుట్టూ తిరిగి గిరిజ ఎక్కడన్నా దాక్కుందేమోనని చూస్తాడు. ఇంతలో గిరిజ గొంతు, "ఎంతటక్ హరివాడవో ?బహవా !" అని వినిపిస్తుంది. రేలంగి 360 డిగ్రీలూ కలయజూసినాక గిరిజ కొండపక్కన మర్రి చెట్టు ఊడలు ఉయ్యాలగా వేసి ఉంటే అందులో ఊగుతూ కనిపిస్తుంది. రేలంగి అను పల్లవి పూర్తి చేసేసరికి గిరిజ నదిలో బేతింగ్ డ్రెస్‌తో ఈదుతూ ఉంటుంది. చరణం పూర్తి అయేసరికి ఇద్దరూ సాతనూర్ డామ్ దగ్గిర కారుదిగుతూ ఉంటారు. పాట అఖరయేసరికి గిరిజ భరతనాట్యం డ్రెస్‌లోనూ, రేలంగి నైట్ క్లబ్ ప్రొప్రయిటరు డ్రెస్సులోనూ ఉంటారు. [షరా : మా ఉమ్మడి అనుమతి లేనిదే ఈ అయిడియాను ఎవరన్నా పిక్చరులో పెట్టేస్తే వారు నిర్దాక్షిణ్యంగా కోర్టుకు లాగ బడుదురు.]

చెప్పవచ్చిందేమిటంటే సాంగ్ పిక్చరై జేషన్‌లో అన్వేషణ అనేది వచ్చేసరికి అన్ని రకాల కంటిన్యూటీల తాలూకు నియమాలా తిరపతెళ్ళి పోతాయి. అది సినిమావాళ్ళ తప్పు కాదు. అన్వేషణలోనే ఆ తప్పున్నది. అందుచేతనే, మనం మామూలు అన్వేషణ లను చూసి జాలిపడతాం గాని రంధ్రాన్వేషణ చేసేవారిని చూసి మండిపడతాం. అసలు అన్వేషణలోనే తప్పుండగా తప్పులను అన్వే షించటం డబుల్ తప్పుకాదా ?

జాలిపడటం మాటకొస్తే అందరికన్నా జాలిపడవలసినది అన్వేషణలో నష్టపోయిన వారిని చూసి. స్మగల్ చేసిన వస్తువులు చాలా చవుక అని అందరికీ తెలుసు; వాటిలో చాలా భాగం నకిలీసరుకన్నది చాలామందికి తెలీదు. ఈ చవుకపారు గడియారాలు, రేడియో సెట్లూ అవీ కొనటానికి అంతులేని అన్వేషణ జరిపి, చివరకు నష్టపోయే అమాయకులను చూసి మనం జాలిపడాలి.

అదేవిధంగా సినిమా కథలు ! సినిమాలకు పనికొచ్చే మంచిమంచి కథలన్నీ బెంగాలీ భాషలోరాని ఉన్న సంగతి ప్రతి లైట్‌బోయ్‌కి తెలిసిపోయింది. కాని బెంగాలీలు రాసిన ప్రతి కథా అంతమోతగా ఉండదన్న సంగతి చాలా మంది ప్రొడ్యూసర్లకు తెలీదు. ఈ పరిస్థితుల్లో ఏసినిమా కంపెనీవాళ్ళయినా, తెలుగు సాహి త్యంనుంచి చేతివాటువేస్తే పని వెళ్ళమారి పోయే కథను వేలకువేలుపెట్టి బెంగాలీనుంచి కొనుక్కుంటే మనం జాలిపడాలి.

● ● ●





మన మనుషుల్లో కొందరు — ్డుమీద నడుస్తూ పోతున్నప్పుడు ఏదో వెతు క్కుంటూ పోతున్నట్టు కనిపిస్తారు. నిజానికి వాళ్ళేమీ వెతకరు — వాళ్ళ నడకే అంతట! కొందరు కళ్ళజోళ్ళవాళ్ళ చూపులుకూడా ప్పుడూ వెతుకుతూనే వుంటాయి. ఒక ఇల్లు ాయన, రోజూ తిరిగి తిరిగి తన యింటికొచ్చి ఓసారి ఎగాదిగా చూసిగాని లోపలికి ప్రవే ంచేవాడు కాదు. ఒక నరసింహంగారు, ికితేగాని ఏదీ ఇచ్చేవాడు కాదు. అనగా ఆయన, జేబులో రోజూ పెట్టుకునే చోటనే ాంపెన్ పెట్టుకున్నా —మనం అడిగితే ఓస ి పక్క జేబూ, బొత్తాలదగ్గరా వెతికి అప్పు అసలు స్థానానికి వచ్చేవాడు. ఇటువంటివా చాలా మంది వుంటారు. మనం అడిగిన స్తువేదో వాళ్ళదగ్గరవున్నదని వాళ్ళకు రూఢి తెలిసే వున్నా — మనం అడిగాక, కాస్త ికితేగాని అది బయటపడదు. అదరాబాదరాగా పుస్తకం కోసమో, టేబిలుమీద వెదకుతూ 'ఇదిగో, పుస్తకం ఇక్కడ పెట్టానూ — కని ంచదేం" అంటాడు వంటింట్లోకి. "ఐతే అక్కడే వుంటుంది చూడండి" అని వం ంట్లోంచి సమాధానం వస్తుంది. ఈయనగా ్రాయ ర్లోను కిందనూ, మంచంమీదా, ుకిందా వెతికి, మళ్ళీ టేబిలుదగ్గరకొచ్చి "హా! ఇక్కడేవుంది" అనుకుని "ఇక్క ేవుందే" అంటాడు వంటింట్లోకి. దీనికి వం ంట్లోంచి ఏ సమాధానమూ రాదు. ఆ సంగతి యనకూ తెలుసు! ఈ రకం అన్వేషకులు మ మతులై వుండవచ్చునేమోగాని, కొందరికి అలవాటు లాంటిది వుంటుంది. టేబిలుమీద ఎదురుగానే అగ్గిపెట్టె కనిపిస్తూవుంటుంది. "అగ్గిపెట్టె ..." అంటాం మనం. ఆయన మనకు అగ్గిపెట్టె ఇవ్వబోతాడు. ఐతే ముందుగా అతని చెయ్యి అటుప్రక్కో ఇటుప్రక్కో పోయి, అప్పుడొచ్చి అగ్గిపెట్టెమీద పడుతుంది. వీళ్ళు నిత్యాన్వేషకులు!

మనపురాణకథల్లో దేవుళ్ళసయితం వెతికిన వాళ్ళే. 'దశావతారములు' దాల్చిన శ్రీ మహావిష్ణువు మత్స్యావతారంలో వేదాలకోసమూ, సోమకాసురుడికోసమూ వెతికాడు. కూర్మావతారంతో మోహినిగా వున్నప్పుడు, అమృతం పంచటానికి దేవతల్లో దానవులను వెతికాడు. హిరణ్యాక్షుడికోసం వరాహావతారంలోనూ, హిరణ్యకశిపుడిని సంహరించటానికి తగిన వేళ, స్థలం, రూపం మొదలైన వాటికోసం నరసింహావతారంలోనూ వెతికాడు. మూడో అడుగు పెట్టడానికి చోటుకోసం వెతుక్కుంటూ వుండేనే వామనుడిని, బలి తన తలపై పెట్టమన్నాడు! శిరస్సులు నరకటానికి రాజులకోసం అన్వేషణ చేశాడు పరశురామావతారంలో. రాముడై సీతకోసం వెతికాడు — కృష్ణుడై ఒక్క శమంతకమణి కోసమే కాదు — చాలావాటికోసం వెతికాడు. బుద్ధావతారంలో సత్యాన్ని అన్వేషించాడు — కలికావతారంలో 'శిక్షణ'కోసం దుష్టుల్ని అన్వేషిస్తూనే వున్నాడు! ఇట్లా భగవంతుడే వెతికాడు. మనం అనగా ఎంత? వెతుక్కోవలసిన 'కర్మ' దేవుడికే పట్టగా, మానవుడికి పట్టడంలో ఆశ్చర్యమూ లేదు. అబ్బురమూ లేదు.

"ఏంరా, ఉద్యోగం దొరికిందా?" అని అడిగితే, "నే నెక్కడా పారేసుకోలేదే, దొరకటానికి" అన్నాట్ట ఒకడు. ఆ 'దొరికింది' అనే పదంమీద మండిపడి.

పశు పక్ష్యాదులు చేసే పనల్లా వెదకటమే. వాటికి ఇంకో ఉద్యోగం లేదు. అవి వెతికేది కూడా రెండింటికోసం, ఒకటి — ఆహారం; రెండు — నివాసం. కుక్కలు సాధారణంగా వెతుక్కుంటూనే పోతాయి. వెతకటంలో మానవుడి మేధకంటె కుక్కల మేధగొప్పది. అందుకనే, నేరస్థుల్ని పట్టుకోవటం మానవులచేత కాకపోతే, ఆ 'అన్వేషణ' కుక్కలు చేసి, మనుషుల్ని పడుతున్నాయి. తుమ్మెదలు పువ్వులకోసం వెతుకుతాయి, పువ్వులు దేవుని పాదాలనువెతుకుతాయి. లేదా స్త్రీలశిరోజాలను వెతుకుతాయి. ఈ స్త్రీల జడలు పురుషుల కళ్ళకోసం వెతుకుతాయి. పురుషుల కళ్ళు ఎప్పుడూ ఇటువంటి వాటినే వెతుకుతూ వుంటాయి. కాబట్టి, అవి కనిపించగానే, నవ్వుతాయి. ఇట్లా ఒకదాన్లోంచి ఇంకోదాన్లోకి 'వెతకటం' అనేది వ్యాపించివుంది కూడా.

సినిమాలలో సాధారణంగా జానపదాల్లో - నాయకుడు నాయికకోసమైనా వెతుకుతాడు - నాయిక నాయకుడికోసమైనా వెతుకుతుంది. లేదా, వారి 'నోములఫలం'టయినా వాళ్ళకోసం వెతుకుతుంది. నాయకుని చెలికాడూ, హాస్యగాడూ, నాయకుడికోసం వెతుకుతాడు. సాధారణంగా ఈ వెతకటాలు చిత్రం ఆఖర్లో జరుగుతాయి. ఎప్పుడైతే చిత్రం అయిపోవాలని, నిర్మించే వాళ్ళకు అనిపిస్తుందో, అప్పుడు వాళ్ళంతా ఒకరి కొకరు దొరికిపోతారు — కావలించేసుకుంటారు! దీనికి బాగా అవసరమైనది 'వెతకటం', 'చెలియా కనరావా'; 'కనుగొనగలనో లేనో' ;'కానగనైతినిగా' "నిన్ను కన్నార గన్నా"—వంటి పాటలన్నీ వెతకటం క్రియతో పెనవేసుకున్న వే.

అన్వేషణ నిరంతరమైనది. ప్రపంచంలో జీవిస్తున్న మనం అందరమూ 'భావి' కోసం అన్వేషిస్తున్న వాళ్ళమే. శరీరాలను వదిలి పోతున్న జీవుళ్ళన్నీ మళ్ళీ శరీరాలకోసం అన్వేషిస్తూనే వుంటాయి. విజ్ఞానమంటేనే అన్వేషణ. అన్వేషణ లేకపోతే విజ్ఞానమే లేదు. ☐☐☐